



# కరపత్రం

SINCE 2014

మంగళవారం జనవరి 14 2025 | సంపుటి :0 | సంచిక : 93 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


## తెలుగు రాష్ట్రాల్లో భోగి కాంతులు.. పండగ వేడుకలు

తెలుగు రాష్ట్రాల్లో భోగి పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. పిల్లలు, పెద్దలు ఉదయాన్నే వీధుల్లో భోగి మంటలు వేశారు. మహిళలు అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. హరిదాసులతో పాటు బసవన్నలు ఇంటింటికీ వెళ్తున్నాయి. కొన్ని చోట్ల సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఎద్దుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందించారు.



## కౌశిక్‌రెడ్డి వీధిరౌడీలా నాపై దాడి చేశారు: ఎమ్మెల్యే సంజయ్



కరీంనగర్: హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వీధిరౌడీలా తనపై దాడిచేశారని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో జరిగిన ఘటనపై ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కౌశిక్‌రెడ్డిపై ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. “కౌశిక్‌రెడ్డి స్వతహాగా చేశారా? ఎవరైనా రెచ్చగొడితే చేశారా? అనేది తేలాలి. ఘటనపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశా. నివేదిక తెప్పించుకుని చర్యలు తీసకుంటారని భావిస్తున్నా. గతంలో ఇతర పార్టీల నేతలను భారాసలో చేర్చుకున్నారు. ఇతర పార్టీల నుంచి చేరికలపై కేసీఆర్, కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి. క్షమాపణలు చెప్పి కేసీఆర్, కేటీఆర్ రాజీనామా చేస్తే నేను కూడా చేస్తా” అని సంజయ్ అన్నారు.

2లో

ఏం జరిగిందంటే?

కరీంనగర్ కలెక్టరేట్‌లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ సన్నద్ధతపై నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సంజయ్ మాట్లాడే సమయంలో.. ఆయన పక్కనే కూర్చున్న కౌశిక్‌రెడ్డి లేచి అభ్యంతరం తెలిపారు. ‘ఈయనకు మైకు ఇవ్వొద్దు.. నువ్వు ఏ పార్టీవయా..?’ అంటూ వేలెత్తి చూపిస్తూ మాటల దాడికి దిగారు.

## జనవరి 26 నుంచి తెలంగాణలో 4 కొత్త పథకాలు అమలు

ఖమ్మం: 2025, జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నూతన రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి 4 కొత్త పథకాలను ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఈ నాలుగు పథకాల అమలు కోసం ప్రభుత్వం దాదాపు 45 వేల కోట్లకు పైగా ఖర్చు చేయబోతుందని చెప్పారు. సోమవారం (జనవరి 13) రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్?లో ఉప ముఖ్యమంత్రి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి. పాటిల్?లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లకు 22 వేల 500 కోట్లు, రైతు భరోసాకు18 వేల కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ కోసం అదనంగా ఖర్చు చేయాల్సి ఉన్న ప్రజలకు ఇచ్చిన హామీ మేర కట్టుబడి అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి పథకంపై సంపూర్ణంగా చర్చించిన తర్వాతే మార్గదర్శకాలు జారీ చేశామని స్పష్టం చేశారు. రైతు భరోసాకు సంబంధించి వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం అందించడం




జరుగుతుందని, ఉపాధి హామీ జాబ్ కార్డ్ ఉండి భూమి లేని వ్యవసాయ కుటుంబాలు 20 రోజులు ఉపాధి హామీ పని చేసినట్లయితే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు అవుతుందని క్లారిటీ ఇచ్చారు.

ప్రతి పథకానికి లబ్దిదారులను గ్రామ సభ పెట్టి పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ కమిటీల సభ్యులను భాగస్వామ్యం చేయాలని.. ప్రతి గ్రామ సభలో కార్యక్రమం పెట్టి ప్రభుత్వ లక్ష్యాలు తెలియజేయాలని పేర్కొన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి చేత జాబితా ఆమోదింపచేసుకొని మంజూరు ప్రోసిడింగ్స్ అందజేయాలని తెలిపారు. ఎంత మంది రైతులకు ఎంత రుణమాఫీ జరిగింది, ఎంత మంది రైతు భరోసా వస్తుంది, బోనస్ వచ్చిన రైతుల వివరాలు తెలియజేస్తు గ్రామాలలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత యంగ్ ఇండియా సమీకృత విద్యాలయాల నిర్మాణం, మెస్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీల పెంపు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య

## తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించడమే లక్ష్యం



2లో

తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.

ఖమ్మం: తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం ద్వారా రూ.54 కోట్ల వ్యయంతో 27 చెరువుల కింద 2400 ఎకరాల ఆయకట్టు సాగులోకి రానుందని చెప్పారు. ఖమ్మం జిల్లాలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి ఆయన మంచుకొండ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. “ఉగాదిలోపే ఈ ప్రాజెక్టును నిర్మించబోతున్నాం. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరివ్వాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నాం. ఖమ్మంలోనే కీలక మంత్రులున్నారు. ఖజానా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల్లో ఉంది. పొంగులేటి వద్ద రెవెన్యూ, హౌసింగ్, తుమ్మల చేతుల్లో వ్యవసాయ శాఖ ఉంది. అందుకే ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా. ప్రమాణస్వీకారం చేసినప్పటి నుంచి అభివృద్ధి, సంక్షేమం విషయంలో ప్రగతిని పరుగులు పెట్టిస్తున్నాం.

## కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలు.. హాజరైన ప్రధాని మోదీ, స్పీకర్ ఓం బిర్లా


దిల్లీ: దిల్లీలోని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నివాసంలో సోమవారం సాయంత్రం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. ఈ వేడుకల్లో పలువురు స్పీకర్ ఓం బిర్లా, కేంద్రమంత్రులు, సినీనటుడు చిరంజీవి, ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను మోదీ వీక్షించారు. గాయని సునీత పాటలతో అలరించారు.



## తెలంగాణ పోలీసు శాఖలో అక్రమ దందాలు..

నాలుగు ప్రభుత్వ శాఖల్లో ఎక్కువ మంది ఆఫీసర్లు అవినీతికి పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కింది నుంచి పైస్థాయి వరకు అధికారులు వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందులో రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్లు, మున్సిపల్, పోలీస్ శాఖలు ఉన్నాయి. అవినీతి అధికారుల తీరును కొంతమంది ఎమ్మెల్యేలు సీఎంవో దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిసింది. ఏసీబీకి పట్టుబడుతున్న వారిలోనూ ఎక్కువగా ఈ నాలుగు శాఖల ఆఫీసర్లే ఉన్నారు. కొన్నింటిలో ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లు కూడా ఇన్ వాల్వ్ అవుతున్నట్టు ఇంటెలిజెన్స్ గుర్తించింది.

2లో



## భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై బహిరంగ చర్చకు సిద్ధం: హరీశ్‌రావు



హైదరాబాద్: రైతు ప్రభుత్వంగా ప్రచారం చేసుకొనే కాంగ్రెస్ రైతులను దగా చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. మాట తప్పినందుకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులందరూ కలిసి ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మెడలు వంచి రావాల్సిన పథకాలు సాధిద్దామని అన్నారు. ఎకరంలోపు భూమి ఉంటే వారిని కూలీలుగా గుర్తించి రూ.12 వేలు ఇవ్వాలన్నారు. భట్టి విక్రమార్క గోబెల్స్‌ను మించిపోతున్నారని ధ్వజమెత్తారు. భారాస హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదని దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
మంగళవారం జనవరి 14 2025

# జుకర్‌బర్గ్ వాదన తప్పు - అశ్వినీ వైష్ణవ్

గతేడాది భారత్ సహా ప్రపంచంలో అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఓటమి చెందాయని జుకర్‌బర్గ్ తప్పుగా చెప్పారని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ ఇటీవల లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ చేసిన వాదనను రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తోసిపుచ్చారు. గతేడాది భారత్ సహా ప్రపంచంలో అనేక దేశాల్లో జరిగిన ఎన్నికల్లో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఓటమి చెందాయని జుకర్‌బర్గ్ తప్పుగా చెప్పారన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో.. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్‌డీఏపై ఓటర్లు విశ్వాసం ఉంచి వరుసగా మూడోసారి గెలిపించిన అంశాన్ని గుర్తుచేశారు.



"ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో 2024లో నిర్వహించిన ఎన్నికల్లో 64కోట్ల మంది ఓటర్లు పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వంపై విశ్వాసం ఉందని తేల్చిచెప్పారు. కొవిడ్-19 తర్వాత భారత్ సహా అధికారంలో ఉన్న అనేక ప్రభుత్వాలు ఓడిపోయాయి అని జుకర్‌బర్గ్ చెప్పడంలో వాస్తవం లేదు. 80 కోట్ల మందికి ఉచిత ఆహారం మొదలు 220కోట్ల వ్యాక్సిన్లు అందించడంతోపాటు కొవిడ్ సమయంలో ప్రపంచ దేశాలకు భారత్ సాయం చేయడం వంటి నిర్ణయాలు మోదీ మూడోసారి విజయానికి నిదర్శనంగా నిలిచాయి" అని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. జుకర్‌బర్గ్ అలా మాట్లాడటం నిరాశకు గురిచేసిందన్న అశ్వినీ వైష్ణవ్.. వాస్తవాలు, విశ్వసనీయతను కాపాడుకుందామంటూ మెటాను ట్యాగ్ చేస్తూ ట్వీట్ చేశారు.

# రాజ్యసభలో నోట్లకట్ట.. ఆ విషయం బాధించింది: ధన్‌ఖడ్

ఇటీవలి పార్లమెంటు సమావేశాల సందర్భంగా రాజ్యసభ లో కరెన్సీ నోట్ల కట్ట కనిపించడం కలకలం రేపిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్ మను సింఘ్వీకి కేటాయించిన కుర్చీ వద్ద ఆ కరెన్సీ నోట్లను గుర్తించినట్లు రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆ సమయంలో వెల్లడించారు. తాజాగా ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఇదే వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ.. ఆ డబ్బు తమదంటూ ఎవరూ ముందుకురాకపోవడం తనను బాధించిందన్నారు. ఇది మన నైతిక విలువలకు సవాలు లాంటిదని పేర్కొన్నారు.

"గత నెలలో రాజ్యసభలో ఓ సీటు వద్ద కరెన్సీ నోట్ల కట్ట లభ్యమైంది. అయితే, ఆ నగదు మాదేనంటూ ఎవరూ ముందుకురాకపోవడం నన్ను ఎంతగానో బాధించింది. అవసరాల దృష్ట్యా తప్పనిసరి పరిస్థితుల్లో ఎవరైనా ఆ నోట్లు తీసుకెళ్తూ ఉండొచ్చు. కానీ, ఈ విషయంలో ఎవరూ ముందుకురాలేదు. ఇది చాలా తీవ్రమైన అంశం. మన నైతిక విలువలకు సవాలులాంటిది" అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు.



రాజ్యసభలో అనేక ఏళ్లపాటు నైతిక విలువల కమిటీ లేదని ధన్‌ఖడ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. 1990ల చివర్లో మాత్రమే రాజ్యసభలో తొలిసారి ఈ కమిటీ ఏర్పాటయ్యిందని తెలిపారు. "రాజ్యసభ ఛైర్మన్‌గా ఒక విషయం మాత్రం చెప్పగలను. సభలో ఉన్నవారు గొప్ప అర్హతలు, అనుభవం కలిగి ఉన్నవారే. కానీ, సభ కార్యకలాపాల విషయానికి వస్తే.. వేరేవారి మార్గనిర్దేశంలో నడచుకుంటారు" అని విచారం వ్యక్తం చేశారు.

నలుగురు పిల్లల్ని కంటే.. రూ.లక్ష నజరానా: మధ్యప్రదేశ్ బోర్డు ఆఫర్

పార్లమెంటు సమావేశాల సమయంలో ధన్‌ఖడ్ నోట్లకట్ట ప్రకటనతో సభలో దుమారం చెలరేగింది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలంటూ భాజపా ఎంపీలు డిమాండ్ చేశారు. ధన్‌ఖడ్ ప్రకటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. దర్యాప్తు పూర్తికాకముందే సభ్యుడి పేరు బయటకు చెప్పడమేంటని ప్రశ్నించారు. సభకు తాను నోట్ల కట్టను తీసుకురాలేదని సింఘ్వీ స్పష్టం చేశారు. తన సీటు వద్ద కరెన్సీ నోట్లు దొరకడం భద్రతా వైఫల్యమేనన్నారు. సభలో ప్రతి సీటు చుట్టూ గాజు గదినిగానీ, ముళ్లతో కూడిన ఇనుప కంచెనుగానీ ఏర్పాటు చేయాలని సూచించారు.

# మోదీ మాట నిలబెట్టుకున్నారు..నేను సీఎం అయ్యా: ఒమర్ అబ్దుల్లా

జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రధాని నరేంద్ర మోదీ ని కొనియాడారు. జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చినట్లుగానే ప్రధాని విజయవంతంగా ఎన్నికలు నిర్వహించారని అన్నారు. మోదీ మూడోసారి ప్రధానిగా అధికారం చేపట్టిన తర్వాత శ్రీనగర్‌లో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. అప్పుడే కశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహిస్తామని ప్రజలకు వాగ్దానం చేశారని అన్నారు. అన్నట్లుగానే నాలుగు నెలలలోపు జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యిందని పేర్కొన్నారు. దాని ఫలితంగానే నేడు తాను ముఖ్యమంత్రి పదవిలో ఉన్నానన్నారు.

జమ్మూ కశ్మీర్ ఎన్నికల్లో అన్ని ప్రాంతాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారని.. ఎక్కడా రిగ్గింగ్, అధికార దుర్వినియోగం జరిగినట్లు ఫిర్యాదులు లేవని పేర్కొన్నారు. అదే విధంగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తానని ఇచ్చిన హామీని ప్రధాని త్వరలో నెరవేరుస్తారని నమ్ముతున్నానని అన్నారు. మళ్లీ



భారత దేశంలోని ఒక రాష్ట్రంగా జమ్మూకశ్మీర్ అవతరిస్తుందని అన్నారు. ప్రధాని మోదీ కృషి వల్ల సరిహద్దుల్లో శాంతిభద్రతలు కొలిక్కి వచ్చాయని ఒమర్ అన్నారు.

పర్యటకపరంగా కూడా కశ్మీర్ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై సోన్‌మార్గ్ ప్రాంతంలో నిర్మితమైన జడ్-మోడ్ సొరంగాన్ని నేడు ప్రధాని మోదీ ప్రారంభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ సొరంగం ప్రారంభంతో ఎగువ ప్రాంతాల ప్రజలు ఇకపై మైదాన ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని.. ఏడాదిలో ఏ సీజన్‌లోనైనా లద్దాఖ్‌ను రహదారి మార్గం ద్వారా చేరుకోవడానికి వీలవుతుందని అన్నారు. దీనివల్ల సోన్‌మార్గ్‌కు పర్యటకుల రాక కూడా పెరగనుందని పేర్కొన్నారు.

లోక్‌సభ ఎన్నికల సమయంలో జమ్మూకశ్మీర్‌లో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి ప్రజల అభివృద్ధి కోసం పాటుపడతానని హామీ ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌ను మళ్లీ రాష్ట్రంగా మారుస్తామని అన్నారు. కశ్మీర్ యువత చేతిలో రాళ్లను వదిలేసి విద్య, అభివృద్ధి వైపు వెళ్లాలని ఎదురు చూస్తున్నారని అన్నారు.

# అజిత్‌పై ప్రముఖుల ప్రశంసలు.. మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉందంటూ పోస్ట్‌లు

కారు రేసింగ్‌లో విజయాన్ని సాధించిన అజిత్‌కు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.




ఇంటర్నెట్ డెస్క్: దుబాయ్ కారు రేసింగ్‌లో సత్తా చాటిన అజిత్‌కు ప్రముఖుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ రేసింగ్‌కు రెండు రోజుల ముందు ప్రమాదం నుంచి బయటపడిన ఈ హీరో పోటీల్లో టాప్‌లో నిలిచారు. 'అజిత్ కుమార్ రేసింగ్' పేరుతో ఇటీవల ఒక రేసింగ్ టీమ్‌ను ప్రకటించిన ఆయన తాజాగా తన టీమ్‌తో కలిసి దుబాయ్ వేదికగా జరుగుతోన్న 24హెచ్ దుబాయ్ కారు రేసింగ్‌లో పాల్గొని విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. దీంతో సినీ, రాజకీయ ప్రముఖులు ఆయనపై ప్రశంసలు కురిపిస్తున్నారు. అగ్ర కథానాయకుడు రజనీకాంత్, సమంత సోషల్ మీడియాలో అజిత్‌ను ఉద్దేశించి పోస్ట్‌లు పెట్టారు. 'అభినందనలు అజిత్. నువ్వు సాధించావు. లవ్‌యూ' - రజనీకాంత్ "అజిత్ కుమార్, ఆయన టీమ్‌కు హృదయపూర్వక అభినందనలు. గొప్ప సంకల్పంతో సవాళ్లను అధిగమించి ప్రపంచ వేదికపై భారతీయ జెండాను ఎగురవేయడం నిజంగా స్ఫూర్తిదాయకం. మీరు, మీ టీమ్ మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నా"- పవన్‌కల్యాణ్ 'మీరు ఇప్పటివరకు సాధించిన విజయాలతో ఆగిపోకుండా.. మిమ్మల్ని మీరు మెరుగుపరుచుకుంటూ ముందుకుసాగుతున్నారు. కష్టపడితే ఏదైనా సాధించొచ్చు అనే దానికి మీరే ప్రత్యక్ష ఉదాహరణ' - సమంత 'తొలి రేసులో అజిత్ కుమార్ రేసింగ్ టీమ్ అసాధారణమైన విజయాన్ని సాధించింది. నా స్నేహితుడు అజిత్ వైవిధ్యమైన అభిరుచుల్లో సత్తా చాటుతున్నారు. ఇవి గర్వకారణమైన క్షణాలు' - కమల్ హాసన్ 'అజిత్ సర్.. ఇది అద్భుతమైన విజయం. మీ టీమ్ అందరికీ శుభాకాంక్షలు. మీ విజయాన్ని చూసి నేను థ్రిల్ అయ్యాను. మన దేశానికి, తమిళనాడుకు మరింత కీర్తిని తీసుకురావాలని కోరుకుంటున్నా' - ఉదయనిధి స్టాలిన్ షాలినికి థాంక్స్ చెప్పిన అజిత్..రేసులో గెలిచిన ఆనందాన్ని అజిత్ తన కుటుంబసభ్యులతో పంచుకున్నారు. తన భార్య షాలినికి థాంక్స్ చెప్పారు. ఆమెను ఆప్యాయంగా హత్తుకున్నారు. 'షాలు నన్ను ఈ రేసులో పాల్గొనడానికి అనుమతించినందుకు నీకు ధన్యవాదాలు' అని చెప్పారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది.

# ఎల్‌ఏసీ వద్ద పరిస్థితి స్థిరంగా.. : ఆర్మీ చీఫ్

సరిహద్దుల వద్ద మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది వెల్లడించారు. చైనాతో సరిహద్దులు పంచుకొంటున్న వాస్తవాధీన రేఖ (ఎల్‌ఏసీ) వద్ద పరిస్థితి సున్నితంగా కొనసాగుతున్నా.. స్థిరంగానే ఉందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. తూర్పు లద్దాఖ్‌లో డెప్సాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్ మొదలైందని తెలిపారు. న్యూదిల్లీలో నిర్వహించిన వార్షిక ప్రెస్‌మీట్‌లో ఆయన ఈ విషయాలను వెల్లడించారు.

భారత సైన్యం మోహరింపులు బలంగా, సమతౌల్యంతో ఉన్నాయని ద్వివేది చెప్పారు. ఎటువంటి పరిస్థితినైనా సైన్యం ఎదుర్కోగలదన్నారు. సరిహద్దుల్లో మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయడంతోపాటు.. సామర్థ్యాలను బలపరుస్తున్నట్లు చెప్పారు.

ఇక పాకిస్థాన్ వైపు ఉన్న నియంత్రణ రేఖ వద్ద చొరబాటు యత్నాలను అడ్డుకొంటున్నట్లు ద్వివేది వెల్లడించారు. పాక్ వైపు ఉగ్ర స్థావరాలు



కొనసాగుతున్నాయన్నారు. ప్రస్తుతం జమ్మూకశ్మీర్‌లో పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని పేర్కొన్నారు. గతేడాది ఇక్కడ మట్టుబెట్టిన వారిలో 60 శాతం మంది ఉగ్రవాదులు పాక్ నుంచి వచ్చినవారేనని తెలిపారు.

ఈశాన్య భారత్‌లోని మణిపుర్‌లో ప్రభుత్వం తీసుకొన్న చురుకైన చర్యలు ఫలితాన్ని చూపిస్తున్నాయని జనరల్ ద్వివేది చెప్పారు. ఈ రాష్ట్రంలో పరిస్థితి అదుపులో ఉందన్నారు. "భద్రతా దళాలు, ప్రభుత్వం చురుగ్గా చేపట్టిన చర్యలు అక్కడి పరిస్థితిని అదుపులోకి తెచ్చాయి" అని చెప్పారు.

## 'కాగ్ నివేదిక'పై కావాలనే ఆలస్యం: దిల్లీ సర్కారుపై హైకోర్టు అసహనం

దిల్లీ: అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ దిల్లీ మద్యం విధానం పై కాగ్ ఇచ్చిన నివేదిక తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ అంశంపై తాజాగా దిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కాగ్ నివేదికపై అసెంబ్లీలో చర్చించకుండా కావాలనే ఆలస్యం చేస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంపై అసహనం వ్యక్తంచేసింది. ఈ తీరు పలు అనుమానాలకు తావిస్తోందని వ్యాఖ్యానించింది.

దిల్లీ మద్యం విధానంపై కాగ్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టేందుకు గానూ ప్రత్యేక సెషన్‌కు ఆదేశించాలని కోరుతూ భాజపా ఎమ్మెల్యేలు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం.. "ఈ నివేదిక విషయంలో మీరు ఉద్దేశపూర్వకంగా అలసత్వం ప్రదర్శించడం దురదృష్టకరం. మీరు వాటిని వీలైనంత త్వరగా స్పీకర్‌కు పంపి.. అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి ఉండాల్సింది. మీరు ఉద్దేశపూర్వకంగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహించకుండా ఆలస్యం చేస్తున్నారని స్పష్టమవుతోంది. ఈ చర్య మీ నిజాయతీపై సందేహాలను లేవనెత్తుతోంది" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ అంశంపై భోజన విరామం తర్వాత పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని కోర్టు వెల్లడించింది.

## తెలంగాణ పోలీసు శాఖలో అక్రమ దందాలు..

### పోలీసు శాఖలో అక్రమ దందాలు..

మొదటిపేజీ తరువాయి

పోలీసు శాఖలోనూ అవినీతి, అక్రమ దందాలు ఎక్కువైనట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. పోలీసు స్టేషన్లలో సీఐలు, ఎస్సైలు సివిల్ వ్యవహారాల్లో తలదూర్చి అవినీతికి పాల్పడుతున్నట్టు తెలిసింది. అంతే కాకుండా ఏదైనా కంప్లయింట్‌తీసుకుంటే.. దాంట్లో ప్రోగ్రెస్ జరగాలన్నా, యాక్షన్ తీసుకోవాలన్నా, ఎఫ్‌ఐఆర్ నమోదు చేయలన్నా లంచాలు డిమాండ్ చేస్తున్నారు. గత ఆరు నెలల కాలంలో ఈ ఫిర్యాదులు ఎక్కువ కావడంతో డీజీపీ ప్రత్యేక దృష్టి సారించారు. కొన్నిచోట్ల ఐపీఎస్‌లు సెటిల్మెంట్లు చేస్తున్నట్టు, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నట్టు సీఎం దృష్టికి వచ్చింది.

నల్గొండ ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీ వ్యవహారంపైనా ప్రభుత్వం ఆరా తీస్తున్నది. హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల పరిధిలో పనిచేస్తున్న ఐపీఎస్ లతో పాటు కింది స్థాయి పోలీసు అధికారుల వ్యవహార శైలిపై నిఘా పెంచారు. నేరుగా ప్రజలతో లింక్ ఉన్న ఈ నాలుగు శాఖల్లో అవినీతి, అక్రమాలు ఎక్కువగా ఉండటంపై సీఎం రేవంత్? రెడ్డి సైతం సీరియస్‌గా ఉన్నట్టు తెలిసింది. ఇలాంటి విషయాల్లో కఠినంగా వ్యవహరించాలని సీఎంవో అధికారులను ఆదేశించినట్టు తెలుస్తున్నది.

## తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

గత భారాస ప్రభుత్వం రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి లక్ష ఎకరాలను కూడా ఆయకట్టులోకి తీసురాలేదు. పాలమూరు, సీతారామ పరిస్థితి కూడా అంతే. అందుకే మేం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతి ఎకరాకు నీరందించాలనే ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం. ఈ వానాకాలం వరిపంట రికార్డు స్థాయిలో 153 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. తెలంగాణ వరి రైతులు రికార్డు సృష్టించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కింద సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టు 15న పంపులను ఆన్ చేశారు. ఆ ప్రాజెక్టును పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ "ఇందిరమ్మ రాజ్యం వచ్చినందుకు గత పదేళ్లలో అమలు కాని పథకాలను అమలు చేశాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాం. రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ, రూ.22వేల కోట్ల రుణమాఫీ, రూ.500కే సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేశాం. ఖమ్మం జిల్లాను వ్యవసాయపరంగానే కాదు భవిష్యత్తులో పారిశ్రామికంగానూ అభివృద్ధి చేస్తామని మాటిస్తున్నా" అని భట్టి విక్రమార్క తెలిపారు.

## కౌశిక్‌రెడ్డి వీధిరౌడీలా నాపై దాడి చేశారు: ఎమ్మెల్యే సంజయ్

మొదటిపేజీ తరువాయి

దీంతో డాక్టర్ సంజయ్ 'నీకేం సంబంధం.. నాది కాంగ్రెస్ పార్టీ.. నువ్వు కూర్చో' అన్నారు. ఈ క్రమంలో వాగ్వాదం పెరిగింది. ఒక దశలో సంజయ్ చేతిని కౌశిక్‌రెడ్డి తోసేశారు. అనంతరం కౌశిక్‌రెడ్డి పరుష పదజాలం వాడటంతో గొడవ పెద్దదై పరస్పరం తోసుకునే స్థాయికి చేరింది. అనూహ్య పరిణామానికి వేదికపై ఉన్న మంత్రులతో పాటు ప్రజాప్రతినిధులు నిర్ఘాంతపోయారు. పక్కనే ఉన్న రామగుండం, పెద్దపల్లి ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్, విజయరమణారావులు వారించే యత్నం చేసినా కౌశిక్‌రెడ్డి వినలేదు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ఆయనను బలవంతంగా సమావేశం నుంచి బయటకు తీసుకెళ్లారు.

## రేషన్ కార్డులోని ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం ఫ్రీ: మంత్రి ఉత్తమ్


ఖమ్మం: రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం (జనవరి 13) రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాల అమలుపై ఖమ్మం కలెక్టరేట్?లోఉప ముఖ్యమంత్రి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితీశ్ వి. పాటిల్?లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. నూతన రేషన్ కార్డుల జారీ అంశంలో అధికారులు మానవీయ దృక్పథంతో పని చేయాలని సూచించారు.ప్రతి సంవత్సరం సన్న బియ్యం మీద 11 నుంచి 12 వేల కోట్ల ఖర్చు చేయబోతున్నా మని తెలిపారు. నూతన రేషన్ కార్డుల జారీ, కార్డులలో నూతన సభ్యుల నమోదు వివరాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. అలాగే.. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 ఇండ్లు చొప్పున రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో పంపిణీ చేయనున్నామని చెప్పారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి 12 వేలు అందిస్తామని, మన్మోహన్ సింగ్ నాయకత్వంలో ఆహారభద్రత చట్టాన్ని దేశంలో ప్రవేశ పెట్టామని గుర్తు చేశారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ కార్యక్రమాలు 2025, జనవరి 26 నుండి ప్రారంభించబోతున్నట్లు వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రాంతంలో భారీగా నిధులు ఖర్చు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ అంశాన్ని ప్రజల దృష్టికి అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకుని వెళ్లాలని పిలుపునిచ్చారు.

# కేరళలో దళిత క్రీడాకారిణి పై ఎడతెగని అత్యాచారం

# నోరు మూసుకున్న ప్రగతి "ఫీ"ల వాదులు

**శివప్రసాద్,మేనేజింగ్ ఎడిటర్**

మొన్న కేరళలో క్రీడాకారిణి అయిన దళిత బాలికపై అత్యాచార సంఘటన సభ్యసమాజానికి బాధాకరమైనది మాత్రమే కాదు అవమాన కారణమైనది,అందరూ సిగ్గుపడాల్సినది అని, విశ్వ హిందూ పరిషత్, జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ రావినూతల శశిధర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు.బాలిక కులాన్ని ఎత్తి చూపిన వారు రేపిస్టుల కుల మతాలను దాచిపెట్టిన వైనం విచారించతగ్గది అని, నేరస్తులకు మర్యాద ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు.ఇక వార్త అసలు లోతుల్లోకి వెళ్లి చూస్తే దళిత మహిళలు,బాలికలపై సైలెంట్ గా జరుగున్న అత్యాచారాలు కోకొల్లలుగా కనిపిస్తాయి.మొన్న ఒక తెలుగు పత్రికలో ఈ కేరళ అత్యాచార సంఘటన అనువాద వార్త ఒకటి మొక్కుబడిగా ప్రచురితమైంది. అత్యాచారానికి గురైన బాలిక కులం బహిరంగ పరిచారు పాత్రికేయులు.బాలికది దళిత కులం అంటే హిందువు అని అర్థమవుతున్నది.మరి నేరస్థులు ఎవరు? వారి కులం గురించి గానీ వారి మతం గురించి గానీ ఈ వార్తలో ప్రచురించలేదు. చివరికి ఆ నేరస్థులది ఏ పార్టీ అన్న విషయం కూడా బహిరంగ పరచలేదు అని అశోక్ నగర్ ట్రైడెంట్ యూత్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వినాయక్ చల్లూరి ఈ సంఘటన పట్ల ఆవేదన వ్యక్తం చేసారు.ఎందుకు ఈ సంఘటనను అప్రధాన వార్తగా చూస్తున్నారని ప్రశ్నించారు. ఎందుకంటే ఈ నేరం జరిగింది కేరళలో. కేరళ అంటే ముస్లిం,క్రైస్తవ మతాల ఆధిపత్యం గల రాష్ట్రం.హిందువులు ఎవరన్నా ఉన్నారంటే వారు




దళిత క్రీడాకారిణిపై 62 మంది అత్యాచారం

» కేరళలో అయిదేళ్లుగా దారుణం.. 15 మంది అరెస్టు

పథనంథిట్ట, జనవరి 11: కేరళకు చెందిన ఓ దళిత క్రీడాకారిణిపై పలువురు అత్యాచారం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. 18 ఏళ్ల ఆ జిల్లా స్థాయి క్రీడాకారిణిపై గత అయిదేళ్లగా కనీసం 62 మంది ఈ దారుణానికి పాల్పడినట్టు శనివారం పోలీసు వర్గాలు తెలిపాయి. ఇప్పటికే 15 మంది నిందితులను గుర్తించి అరెస్టు చేసినట్టు పేర్కొన్నాయి. ఇందులో 40 మందిపై పోక్సో చట్టం కింద కేసులు పెట్టారు. ఆ బాలిక 13 ఏళ్ల వయసు ఉన్నప్పుడే ఆమెపై లైంగిక దాడి జరిగింది. పొరుగింటి వ్యక్తి ఒకరు బలవంతంగా ఆమెను కొండ పక్కన ఉన్న ఇంటి తీసుకువెళ్లి బూతు చిత్రాలు చూపించాడు. అనంతరం అతడు, అతని స్నేహితులు అత్యాచారం చేశారు. పోటీల నిమిత్తం వివిధ ప్రదేశాలకు వెళ్లినప్పుడు తోటి ఆటగాళ్లు, కోచ్‌లు కూడా లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. అయితే దీనిని ఇంతవరకు ఆమె తల్లిదండ్రులకు చెప్పలేదు. తండ్రి మద్యానికి బానిస కావడంతో పెద్దగా పట్టించుకోలేదు. ఆమె తన తండ్రి సెల్‌ఫోన్‌నే ఉపయోగించుకునేది. ఆ ఫోన్‌లోని కాంటాక్టు లిస్టులో ఉన్న వ్యక్తులే ఈ దారుణానికి పాల్పడినట్టు తేలింది. కేరళ మహిళా సమాఖ్య సొసైటీ వాలంటీర్లు ఇటీవల క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటున్న క్రమంలో ఈ నేరం వెలుగులోకి వచ్చింది. దాంతో వారు పథనంథిట్ట జిల్లా శిశు సంక్షేమ కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఆ కమిటీ చైర్మన్, న్యాయవాది ఎన్.రాజీవ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై 3రోజుల్లో నివేదిక ఇవ్వాలని మహిళా కమిషన్ రాష్ట్ర అధికారులను ఆదేశించింది.




ఖచ్చితంగా కమ్యూనిస్టు పార్టీలకు చెందిన వారై ఉంటారు. కేరళలో కమ్యూనిస్టు కాని హిందువులు ఎవరన్నా మిగిలి ఉంటే వారు నిర్భాగ్యులు.కాబట్టి ఈ వార్తను,ఈ నేరాన్ని మరుగున పడేస్తారు. ఈ ఘోర సంఘటనను ఎవ్వరూ పట్టించుకోరు.దళిత సంఘాలు నోరు విప్పవు. రోడ్డు ఎక్కరు. ఏ పత్రికా ఈ వార్తకు ప్రాముఖ్యం ఇవ్వదు.కారణం అర్థమవుతున్నది కదా! ఈ వార్తకు ప్రాముఖ్యత ఇవ్వకపోవడానికి కారణం కేరళలో బిజెపి అధికారంలో లేదు. నేరస్థులు బిజెపి వాళ్ళు కాదు కాబట్టి. దళితులపై జరిగే అరాచకాలకు కూడా లెక్కలుంటాయి.బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరిగే నేరాల పట్ల మాత్రమే స్పందించాలని దయలేని ఈ అభ్యుదయ వాదులకు షరతు ఉన్నట్టున్నది. కేరళలో,పశ్చిమ బెంగాల్ తో పాటు బిజెపి యేతర రాష్ట్రాల్లో దళితులపై జరిగే అకృత్యాలు లెక్కలోకి రావు.కేవలం బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరిగే సంఘటనల పట్ల మాత్రమే ఈ శక్తులు స్పందిస్తాయి.ఆ ఘోరాలు మనువాద కోవలోనికి వస్తాయి. అగ్రవర్ణ హిందువుల అణచివేత లిస్టులో చేరతాయి.ఈ రకంగా నేరాలకు కూడా కమ్యూనిస్టు వర్గ శత్రు విభజన ఉంటుంది.ఈ నిర్భాగ్య దళిత బాలిక బిజెపి పాలిత రాష్ట్రంలో అత్యాచారానికి గురి కాలేదని ప్రగతిశీల సంఘాలు బాధపడుతూ ఉండి ఉంటాయి.కుహనా అంబేద్కర్ వాదులు, దళిత ముసుగులో బతికేస్తున్న క్రైస్తవ మూకలు ఈ ఘటన పట్ల ఎలాంటి గొడవా చెయ్యరు.కమ్యూనిస్టు ప్రజాసంఘాలు,సుందరయ్య విజ్ఞాన కేంద్ర ఆశ్రిత విప్లవకారులు ఈ ఘటన పట్ల కన్నెత్తి చూడరు.ఇక నేరస్థులు ముస్లిం మతానికి చెందిన వారైతే, ఇక ఏ కమ్యూనిస్టు గాని, ఏ ప్రగతిశీల గతి తార్కిక భౌ భౌ.. తిక్క వాదులు గానీ ముసుగు తన్ని పడుకుంటారు.మొన్న జనవరి 10వ తేదీన ఈ అరాచకం వెలుగు చూసింది.అతి పేద కుటుంబానికి చెందిన 13 ఏళ్ల బాలిక 5 సం.లుగా నిరంతరం రేపులకు గురవుతూనే ఉంది.అభం శుభం తెలియని ఈ చిన్న వయస్సు బాలికపై ఒకరి తర్వాత ఒకరు మొత్తం 62 మంది ఈ బాలికను రేప్ చేస్తూనే ఉన్నారు. ఎవ్వరికి చెప్పుకున్నా ఆ బాలిక వేదన అరణ్య రోదన మాత్రమే అయ్యింది.తాగుబోతు తండ్రి, నిస్సహాయస్థితిలో తల్లి, ఏమీ తెలియని వయస్సులో ఆ బాలిక ఎంత అరాచకానికి గురయ్యిందో, ఎంత అవమానం, ఎంత వేదన



More arrests in case of sexual abuse of Dalit minor girl in Kerala

14 arrests recorded in the case in which t[he] girl was allegedly sexually abused multip[le] times since she was 13.

Updated – January 11, 2025 08:08 pm IST – PATHANAMTHITTA

Nine more persons were apprehended on Saturday in connection with the alleged sexual abuse of a Dalit minor girl, bringing the total number of arrests to 14. The arrest [of] five persons was recorded on Friday in connection with the same case.

The police have so far registered five FIRs across two police stations, with more expected to follow. These cases are based on statements from the survivor, aged 18 now, who was allegedly subjected to abuse multiple times since the age of 13.

Those arrested on Saturday are Shamnad, 2[?] Afzal, 21; his brother Ashik, 20; Nidhin Prasad, 21; Abhinav, 18; Karthik, 18; Sudhish 27; and Appu, 31. The ninth individual is a [...]

అనుభవించిందో తలచుకుంటే అంతులేని బాధ కలుగుతుంది. ఎవ్వరు ఆ బాలికకు న్యాయం చేసేది? కేరళను పాలిస్తున్న కమ్యూనిస్టు పార్టీల ప్రభుత్వం స్పందన ఏమిటి? ఇక కేరళ లోని వయనాడ్ లో గెలిచిన అన్నా చెల్లెళ్ల ప్రతిస్పందన ఏమిటి? సంవిధాన్ రక్ష ఏది మై లడ్కీ హూ.. లడ్ సక్తీ హూ..అని భరోసా ఇచ్చే మహిళా సంఘాలు ఎక్కడ దాక్కున్నాయి.ఇక, ఈ వార్తను ప్రచురించిన తెలుగు పత్రిక యొక్క నైతికత కూడా ఎంత గొప్పగా ఉందో చూడండి.ఇటువంటి అత్యాచార వార్తల్లో, మత ఘర్షణల్లో కుల మతాలను ప్రస్తావించకూడదు అని పాత్రికేయ నిబంధనలున్నాయి.మరి అత్యాచారానికి గురైన అసహాయురాలి కులం ప్రస్తావించిన్నప్పుడు.. ఆ నేరస్తుల కులం మతం గురించి ఎందుకు వ్రాయరు? ఇంగ్లీష్ దిన పత్రిక "ద హిందూ" జనవరి 11వ తేదీ శనివారం రోజు ప్రచురించిన వార్తలో ఆ ముష్కరుల పేర్లు బాజాప్తా ప్రచురించింది.ఓ కమ్యూనిస్టుల్లారా! సూడో అంబేద్కరిస్ట్, క్రిప్టో క్రైస్తవ మేధావులారా! మీ ఉదారవాద ముస్లింలను వెంట బెట్టుకొని నోరు విప్పండి.నేరస్థులది ఏ కులమైనా, ఏ మతమైనా, ఏ పార్టీ అయినా శిక్షకు గురి కావాల్సిందే. ఓ మేతావులారా! సెలెక్టివ్ అంశాల మీద మాత్రమే మాట్లాడే మీ ధోరణి సమాజానికి కీడు చేస్తుందని గుర్తించండి. సామాజిక బాధ్యతతో మెలగండి. నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో భాగస్వాములవండి.పాలస్తీనా లో జరుగుతున్న అరాచకాలపై ప్ల కార్డులు పట్టుకొని రోడ్డెక్కి అరిచే భౌ తిక్క వాదులారా! మన దేశంలో మన పక్క రాష్ట్రంలో జరిగిన ఘోరం మీకు కనిపించదా? మానవ హక్కుల పేరుతో అమానవీయ ప్రవర్తన చూపే ఎర్ర వెర్రి మేధావులు ఎక్కడ దాక్కున్నారు. మీకు విదేశీ నిధులు అందితే తప్ప మాట్లాడరా? దళితుల్లో చైతన్యాన్ని తప్పుదారి పట్టించి ఇంకెన్నాళ్ళు జాతికి ద్రోహం చేస్తారు? దిక్కులేని పసి బాలికపై 5 సం.లుగా జరిగిన ఈ ఘోర అత్యాచారంపై నోరు విప్పండి.మీ ప్రవర్తనను కాలం గమనిస్తున్నది, లోకం గమనిస్తున్నది. మతి గతి లేని ప్రగతిశీల వాదులపై, తిక్క వేశాలేసే భౌ తిక్క వాదులపై కాలం సమాజం అత్యాచారం చేస్తుంది, చేసి తీరుతుందని అంటున్నారు. వివిధ పౌర సంఘాల కార్యకర్తలు,నాయకులు ఈ సంఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు.

## హరీష్ రావు సంక్రాంతి శుభాకాంక్షలు

**కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి**



జిల్లా,రాష్ట్ర ప్రజలకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు గారు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని.. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి,క్రాంతి తీసుకరావాలని ఆకాంక్షించారు.. ప్రజలందరు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని... పసిడి పంటలతో ఫరిడ విల్లాలన్నారు..ఈ భోగి పండగ మన అందరికి భోగా భాగ్యాలు ప్రసాదించాలి అని, కనుమ పండగ కనువిందుగా జరుపుకోవాలని ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలి అని భగవంతున్ని కోరుకున్నారు.. ప్రజలందరికి శుభం చేకూరాలని , ఈ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు...సంక్రాంతి సందర్భంగా ఎగరవేసే పతంగుల పట్ల చిన్నారులపై తల్లి తండ్రులు ద్రుష్టి పెట్టాలని, తగు జాగ్రత్తలు తీసువాలని హరీష్ రావు గారు సూచించారు....

## క్రికెట్ విజేతలకు బహుమతుల ప్రదానం

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో యమాపూర్ సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న సౌజన్యం తో పెండ్స్ యుత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నీలో 8 జట్లు పాల్గొన్నాయి. విజేత లుగా నిలిచిన విన్నర్ ఆరె నరేంధర్ జట్టు, రన్నర్ పట్నం నవిన్ జట్లకు సోమవారం గ్రామపంచాయతి కళావేదికలో కప్పులు బహుమతులతోపాటు, టోర్నీ కప్పులు షీల్డులు అందచేశారు. క్యాష్ రివార్డులు అందచేశారు.అనతరం నిర్వహకులను యువజన సంఘ సభ్యులు శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి



కమిటీ చైర్మన్ ఎడిపల్లి గంగారెడ్డి, నాయకులు సున్నం సత్యం, దేశేట్టి రాజరెడ్డి, ఆరె రమేష్, కల్లెడ గణేష్, అడువాల రాము, సేవాదళ్ మండల అధ్యక్షుడు నాంపల్లి వెంకటాద్రి, ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ



డైరెక్టర్ గుమ్మల రమేష్, బుర్రి ముత్యం, తరి రామనుజం, ఆరె రమేష్, చంద్ర రెడ్డి, పోతరాజు శివరాజం, మాజీ ఉపసర్పంచ్ అసతి పెద్దరాజం,నిర్వహకులు ఆరె నరేందర్, కల్లెడ నరేంధర్, అన్నారపు రాకేశ్, బర్మ నాగేశ్, అన్నారపు శ్రీకాంత్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

... సౌజన్యం అంకతి భరత్

## ఘనంగా గోదాదేవి రంగ నాయకుల కల్యాణం



**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి కోరుట్ల నియోజక వర్గం**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, వర్షకొండ గ్రామంలలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయలలో గోదాదేవి(అండలమ్మా) రంగ నాయకుల కళ్యాణం మహొూత్సవం సోమవారం అర్చకులు అధ్వర్యంలో జరిగింది. గోదాదేవి రంగ నాయకులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంపతులు దొంతుల శ్యామల తుక్కారం, మాజీ ఎంపీటీసీ ఫోనుకంటి వెంకటి, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, గ్రామభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెళ్ళి వెంకటస్వామి, ఆలయ కమిటీ చైర్మన్ బండి పెద్ద గంగారెడ్డి, అర్చకులు దయాత్రి లక్ష్మి నరసింహ స్వామి చార్యులు, అన్వేష్ చార్యులు, రామ లక్ష్మణ చార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల అరుణోదయ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో 16 జనవరి 2025 గురువారం ఉదయం 10:00 గంటలకు , హెచ్ డి ఎఫ్ సి, యాక్సిస్ బ్యాంక్ , ముత్తూట్ ఫిన్ కార్ప్ ల యందు ఉద్యోగాల కొరకు శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది.ఉద్యోగం తెలంగాణలో ,ప్యాకేజ్ 2.24 మరియు ఆకర్షణీయమైన ఇన్సెంటివ్ లు ఉంటాయని కావున నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్ గారు తెలిపారు .ప్రతి రెండు నెలలకు ఒకసారి శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్




నిర్వహించడం జరుగుతున్నదని, ఇప్పటివరకు 11 క్యాంపస్ డ్రైవులు నిర్వహించడం జరిగింది అని 404 మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించడం జరిగింది అని ప్రిన్సిపాల్ పోతని నవీన్ కుమార్ గారు తెలియజేశారు .మీకు సహాయం కొరకు ఈ 8106764653 నెంబర్ పై కుమార్ ను సంప్రదించమని తెలిపారు.విద్యా అర్హతలు: గ్రాడ్యుయేషన్ మరియు 30 సంవత్సరాలు వయసు మించకూడదు. డాక్యుమెంట్ వెరిఫికేషన్ కొరకు ఎస్ఎస్ సి, ,ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్ లు, పాన్ కార్డు మరియు ఆధార్ కార్డు తో పాటు మీ యొక్క రెస్యూమ్ తీసుకొని ఇంటర్వ్యూకి రాగలరని చెప్పారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన మిత్రబృందం...

**కరపత్రం ప్రతినిధి, వీణవంక, జనవరి 13.**

వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గంగిపల్లి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుమారుడి స్నేహితులు, ఆ కుటుంబానికి



సోమవారం క్వింటల్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలువేరి రమేష్, రాధారపు తిరుపతి , తాళ్లపల్లి శ్రీనివాస్, పొన్నం రవీందర్, గాజుల రవీందర్, నీల కుమార్ తదితరులు అందజేశారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
మంగళవారం జనవరి 14 2025

# తెలంగాణలో ప్రజా పాలన...

- తప్పుడు ప్రచారాలు మానుకో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి...
- చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం....
- బిఆర్ఎస్ నేతల తప్పుడు ప్రచారాన్ని రైతులు నమ్మొద్దు.....
- రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ....
- రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం...
- హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రజక...

**కరపత్రం శంకరపట్నం జనవరి 13**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన అందిస్తున్నారని,తప్పుడు ప్రచారాలు మానుకో హుజురాబాద్ బి ఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, చివరి ఆయకట్టు వరకు రైతులకు నిరంధిస్తామని హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి రజక హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి హితవు పలికారు. సోమవారం హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కిరణ్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు తిరుపతి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రజక నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీలతో పాటు, రైతు సంక్షేమం కోసం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రైతును ఆర్థికంగా ఎదిగేందుకు దశలవారీగా నిధులను విడుదల చేసి రైతుకు అండగా రాష్ట్రంలోని




కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రివర్గము అహర్నిశలు కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక, మతిభ్రమించి కాంగ్రెస్ పార్టీ ని అవాస పాలు చేసేందుకు హుజురాబాద్ శాసనసభ్యులు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వాడి కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ప్రాంతంలో సాగునీరు అందదని రైతులను అయోమయానికి గురి చేస్తున్నాడని రైతులు హుజురాబాద్ ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాటలను నమ్మవద్దని చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు అదించి, రైతులకు అండగా ఉంటామని, శాసనసభ్యుడు అయి ఉండి కూడ అధికారులను, సంప్రదించకుండా వారి సమాచారం తెలుసుకోకుండా తప్పుడు ప్రచారాన్ని మీడియా ముందు తప్పుడు ప్రచారం చేయడం సరికాదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము రైతు పక్షపాతి రైతు ఆర్థిక వృధాలే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, రైతులు ఎలాంటి దిగులు చెందవద్దు అని రైతులకు భరోసా కల్పించారు. జిల్లాకు చెందిన రవాణా ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్, కరీంనగర్ జిల్లా ఎమ్మెల్యేలు ఎస్సారెస్పీ కాలువ నీటి విడుదల కోసం ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారని, అది చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీని అభాసుపాలు చేయాలని తాపత్రయంతో హుజురాబాద్ ప్రతిపక్ష బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రైతులకు సాగునీరు ప్రభుత్వం విడుదల చేయదని తాను షట్టర్లు పగలగొట్టి సాగునీరందిస్తానని తప్పుడు ప్రచారం చేయడం. రైతులు నమ్మవద్దని, ఒక గుంట వేసిన పంట ఎండకుండా చివరి ఆయకట్టు వరకు పంట పూర్తయ్యే వరకు ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా రైతులకు సాగును రమ్మిస్తామని తిరుపతి ఈ సందర్భంగా వెల్లడించారు. ఎమ్మెల్యే హోదాలో ఉండి పాడి కౌశిక్ రెడ్డి రైతులను అయోమయానికి గురిచేస్తూ కాంగ్రెస్ పార్టీని అభాసుపాలు చేయాలని మీడియా ముందు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఇప్పటికైనా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తప్పుడు ప్రచారాలను మానుకోవాలని లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని తిరుపతి రజక హెచ్చరించారు. ఈ సమావేశంలో హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు సదానందం, కిరణ్ రెడ్డి, భిక్షపతి, చాంద్ పాషా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా



**కరపత్రం దినపత్రిక మెదక్ నర్సాపూర్.**
మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గశివంపేట్ మండల్ సీతారాం తాండా గ్రామ పంచాయతీలో పద్మావత్ లచ్చిరాం, అనరోగ్యం బాగాలేక మృతి చెందాడు ఆ కుటుంబాని పరామర్శించిన ప్రముఖ సంఘసేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధులనుండి పదివేల 10000. రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో శివంపేట తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, సీతారం తండా, గ్రామ శాఖ అధ్యక్షులు రాజేందర్ నాయక్, మహేందర్ విజయ్ అజయ్ మోహన్ రామ్ సింగ్ సక్రు నాయక్ వెంకట్ టిఆర్ఎస్ కార్యకర్తలను తదితరులు పాల్గొన్నారు

## చైనా మాంజాకు దూరం ఉండండి తాజా మాజీ ఉపసర్పంచ్ అశోక్.

**కరపత్రం దినపత్రిక మెదక్ నర్సాపూర్.**
సంక్రాంతి వేళ గాలిపటాలు ఎగరేడానికి చైనా మాంజా వద్దొదని రెడ్డిపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ అశోక్ గౌడ్ అన్నారు.సంక్రాంతికి ముందే చైనా మాంజా మెడ మీద కత్తిలా వేలాడుతోందనే విషయం అందరూ గమనించి తీరాలి. సింథటిక్, నైలాన్ తదితర పదార్థాలతో తయారైన చైనా మాంజా అంత త్వరగా తెగదు. ఇది పదునుగా ఉండటం వల్ల గాలిపటాలు ఎగిరేసేటప్పుడు ఎన్నో ప్రమాదాలకు కారణమవుతోంది. ఇప్పటికే ఎందరో చైనా మాంజా ఎఫెక్ట్‌తో ప్రాణాలు కోల్పోయారు. సంక్రాంతి సెలవులలో తమ తమ పిల్లలను జాగ్రత గా చూసుకోండి. గాలి పటం ఎగర వేసేటప్పుడు దాబాల పైన గాని మరి ఎత్తు ప్రదేశంలో పిల్లలు ఎక్కుతున్నారు దానివల్ల విద్యుత్ తీగల కు తగిలి మరియు ఎత్తు ప్రదేశం నుంచి జారిపడి అనేకమంది పిల్లల ప్రాణాలు బలి కావడం జరుగుతుంది. తమ తమ పిల్లలు చాలా విలువైన ఆస్తిగా భావించాలి వారిపట్ల నిర్లక్ష్యం చేయరాదు. రానున్న మూడు నాలుగు రోజులు మన పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. మనుషుల, మూగజీవాల ప్రాణాలతో పాటు పర్యావరణానికి హాని కలిగించే చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరముంది.

## సంతోష్ గుప్తా సంక్రాంతి శుభాకాంక్షలు

**కిరణ్ చిట్యాల, కరపత్రం ప్రతినిధి కుత్బుల్లాపూర్**
నిన్న భోగి పండగ రోజు కొంపల్లిలో జరిగిన యువజన సంఘాల సమాఖ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు శ్రీ సంతోష్ కుమార్ గుప్తా తెలుగు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు అందించారు.“సమాజం .. యువత” అనే అంశం పై కొంపల్లిలోని ఉజ్జయిని అపార్ట్మెంట్ కమ్యూనిటీ హాల్ లో జరిగిన సెమినార్ లో మాట్లాడిన సంతోష్ గారు వినోదాలకైనా,విప్లవాలకైనా యువతనే ఆధారమని అన్నారు.సామాజిక సమస్యల పరిష్కారంలో యువకులు ముందుండాలని అన్నారు. నేటి బాలలు రేపటి పౌరులు అంటారని కానీ నేటి యువకులు నేటి పౌరులని అన్నారు.రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పనితీరు పట్ల సమగ్ర అవగాహనతో, శాస్త్రీయ విశ్లేషణతో ప్రజా రంగంలో అవగాహన పెంచుకోవాలని చెప్పారు.శిథిలమైన తెలంగాణ ఆర్థిక స్థితిని దారిలో పెట్టడానికి తీవ్రంగా కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి బాసటగా నిలవాలని కోరారు.భోగి, సంక్రాంతి,కనుమ పండగ శుభ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న యువకులకు, ప్రజా సంక్షేమానికి పాటుపడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, మంత్రి వర్గానికి,యువకులకు, ప్రజలకు శ్రీ సంతోష్ కుమార్ గుప్త గారు శుభాకాంక్షలు తెలియజేసారు.




## తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.కూన వేణుగోపాలకృష్ణ అశేష సేవలను అభినందిస్తూ

- ప్రతిష్టాత్మకమైన గౌరవ పురస్కార్ జ్ఞాపికను ప్రతిష్టాత్మకంగా సన్మానించి అభినందించిన మైసూర్ మహారాజ్
- మైసూర్ లో తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి సత్తాను చాటి ప్రముఖుల మన్ననలు పొందిన డా.కూన వేణుగోపాలకృష్ణ
- తెలంగాణ రాష్ట్రం నుండి మైసూర్ మహారాజు పిలుపుమేరకు స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి డా.కూన వేణుగోపాలకృష్ణకు ఆహ్వానం

**కరపత్రం దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

మైసూర్ మహారాజ్ హెచ్.ఈ. శ్రీ యాదువీర్ కృష్ణ దత్తు చమరాజా వడ్డీఆర్, మైసూర్లో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి జాతీయ యువజన వారోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రానికి కి చెందిన ప్రముఖ వక్త, సామాజిక ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల అధ్యక్షులు డా.కూన వేణుగోపాలకృష్ణకు ఆహ్వానం అందగా డా.కూన వేణుగోపాలకృష్ణ ఆహ్వానాన్ని స్వాగతించి మైసూర్ కి వెళ్లడం జరిగింది,మైసూర్ లో నిర్వహిస్తున్న భరత జాతి ముద్దుబిడ్డ స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్రఅధ్యక్షులుగా హాజరైనందుకు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి ద్వారా నాకు గర్వ కారణంగా ఉంది అన్నారు, అనేక సంవత్సరాలుగా యువజన సంఘాలకు యువజన ఉద్యమాలకు పురుడుపోస్తూ సామాజిక అసమానతులను రూపుమాపడం కోసం భారత దేశ




భరతమాత ముద్దుబిడ్డ స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని యువతి యువకులను చైతన్యం చేస్తూ సమాజ శ్రేయస్సుకోసం భారతదేశం గర్వపడే విధంగా భారతదేశం యువజన శక్తి భరతమాత ముద్దుబిడ్డ మహనీయుడు స్వామి వివేకానంద ఆశయ సాధన తో అనేక సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం అందుకొని విజయాలు సాధించి యువజన సంఘాలకు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల నాయకులైన డాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ శ్రీకారం చుట్టినటువంటి యువజన ఉద్యమాలకు భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం కీర్తిని సాధించుకోవడం జరిగింది, ఇటీవల తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి ద్వారా స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని 2000 మంది యువతి యువకులను విద్యార్థిని విద్యార్థులను చైతన్యం చేసి స్వామి వివేకానంద ఆశయ సాధనకు ఆ మహనీయుని స్ఫూర్తిగా ర్యాలీ నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలోని గొప్ప చరిత్ర సృష్టించిన మహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడంతో తెలంగాణ రాష్ట్రంలో యువజన సంఘాల స్ఫూర్తిని గుర్తించి మైసూర్ మహారాజు నిర్వహిస్తున్న స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సామాజిక ఉద్యమ కెరటం, ప్రముఖ వక్త, యువజన సంఘాలకు స్ఫూర్తి, నా సేవలను అభినందిస్తూ డా. కూన వేణుగోపాలకృష్ణ అను నాకు మైసూర్ మహారాజు నుండి ఆహ్వానం పలకడంతో వారి ఆహ్వానం మేరకు మైసూరులో నిర్వహిస్తున్న స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి హాజరై యుగపురుషుడు భరతమాత ముద్దుబిడ్డ స్వామి వివేకానంద సేవలను స్వామి వివేకానంద జయంతి వేడుకలవేదికపై సమావేశంలో అబ్బురపరిచే విధంగా ప్రతిష్టాత్మకమైనటువంటి ప్రసంగాన్ని అందించి తెలంగాణ తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సత్తాను మైసూర్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కీర్తిని ప్రదర్శించి తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితికి గొప్ప గుర్తింపు తీసుకురావడం కోసం అట్టహాసంగా ప్రతిష్టాత్మకమైన గుర్తింపుకు శ్రీకారం చుట్టి, తెలంగాణ రాష్ట్రం నుండి మైసూర్ మహారాజు ప్రత్యేక గౌరవాన్ని అందించి వేదికపై ప్రతిష్టాత్మకమైనటువంటి స్వామి వివేకానంద పట్టిమ పురస్కార జ్ఞాపికను నాకు అందించినందుకు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులుగా నాకు ఎంతో సంతోషంగా ఉందని డా. కూన వేణుగోపాల కృష్ణ పత్రికా సమావేశంలో తెలియజేస్తూ, నా విన్నంటూ ఉంటూ సమాజ శ్రేయస్సుకోసం తలపెట్టే సామాజిక కార్యక్రమాలకు పురుడు పోయడానికి సంకల్ప బలాన్ని అందించిన నా భార్య కూనశాలిని, నా తల్లి స్వర్గీయ కూన గంగమ్మ, నా తండ్రి కూన దుర్గయ్య కుటుంబ సభ్యులు మరియు తెలంగాణ రాష్ట్ర యువజన సంఘాల రథసారథిలకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు.

## మొలంగూర్ లో భూమి ఆక్రమణ...

- ఆక్రమణ భూమి సర్వే కోసం శాఖ పరంగా చర్యలు..
- గణేష్ కు హామీ ఇచ్చిన ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం...
- మొలంగూర్ క్షేత్రస్థాయి పర్యటనకు వస్తా... ఎమ్మెల్సీ కోదండరాం...

**కరపత్రం శంకరపట్నం జనవరి 13**
ఆక్రమణకు భూమైన ప్రభుత్వ భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి , శాఖ పరంగా చర్యలు తీసుకునే అందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ డి జేఏసి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చినట్లు వెలుగునీడ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, మొలంగూర్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మోరె గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని సర్వే నంబర్ 703,378 ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని, పాలకులతో పటు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి డాక్టర్ సత్యనారాయణ, జిల్లా కలెక్టర్, తోపాటు రెవెన్యూ శాఖ అధికారులకు వినతి పత్రాలు అందజేయడం





జరిగిందని, ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని మొలంగూర్ గ్రామంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ గృహాలు నిర్మాణం చేసి, గ్రామంలోని ఎస్సీ ,ఎస్టీ బీసీ, మైనారిటీ భూమి, ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ గృహాలు నిర్మాణం చేసి అందజేయాలని, తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను హైదరాబాదులో పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని ఓ వినతిపత్రం అందజేసి, పేదలకు న్యాయం చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. స్పందించిన ఎమ్మెల్సీ కోదండరాం శాఖ పరంగా అన్ని చర్యలు తీసుకునేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తాన, మొలంగూర్ గ్రామాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి ఆక్రమణకు గురైన భూమిని పరిశీలించి ప్రత్యేక చర్యలు తీసుకొని గ్రామంలోని భూమి ఇండ్లు లేని పేదలకు ఇందిరమ్మ గృహాలు నిర్మాణం చేర్చుటకు శాఖపరంగా తన వంతు సహాయ సహకారాలు అందజేసి పేదలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చినట్లు గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జన సమితి రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి అరికెల స్రవంతి, యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కర్రీ సతీష్ యాదవ్, తదితరులు ఉన్నారు.